# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం 22 మే 2025 పేజీలు 8


## హయత్‌నగర్‌లో రోడ్డు ప్రమాదం..
# ముగ్గురి దుర్మరణం




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ శివారు హయత్‌నగర్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. కుంట్లూరులో డీసీఎం, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందారు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. మృతులను కుంట్లూరుకు చెందిన పిన్నింటి చంద్రసేనారెడ్డి (24), చుంచు త్రినాథ్ రెడ్డి (24), చుంచు వర్షిత్ రెడ్డి (23)గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన అలిమేటి పవన్ కల్యాణ్ రెడ్డిని చికిత్స నిమిత్తం హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షం కురుస్తోంది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, సైదాబాద్, సంతోష్‌నగర్, చాదర్‌ఘాట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డలో వర్షం పడుతోంది. దీంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురుస్తోంది. నర్సంపేట, ఖానాపురం మండలాల్లోని -2 లో

# వక్ఫ్ ఒక ట్రస్ట్.. ముస్లిం మతంలో భాగం కాదు : సుప్రీంలో కేంద్రం




హైదరాబాద్ పెన్ పవర్: వక్ఫ్ సరికొత్త చట్టంపై సుప్రీంకోర్టులో జరుగుతున్న విచారణకు సంబంధించి.. ప్రభుత్వం తన వాదనలను వినిపించింది. సుప్రీంకోర్టుకు సమర్పించిన తన అఫిడవిట్ లో కీలక అంశాలను స్పష్టం చేసింది. వక్ఫ్ బోర్డు అనేది ఓ ట్రస్ట్.. ఛారిటీ సంస్థ అని వివరించింది. అలాంటి ఛారిటీ సంస్థకు.. -2 లో

## ఉత్తమ్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్
# అత్యవసర ల్యాండింగ్


- కోదాడలో అత్యవసరంగా ల్యాండ్ అయిన హెలికాప్టర్
- ఇంజిన్‌లో సాంకేతిక లోపమే కారణమని ప్రాథమిక నిర్ధారణ
- ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశం

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఈ ఘటనతో కాసేపు ఆందోళనకర వాతావరణం నెలకొన్నప్పటికీ, మంత్రి సహా హెలికాప్టర్‌లోని వారంతా సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఓ అధికారిక కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి కోదాడకు ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరారు. -2 లో



# దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద విగ్రహానికి నివాళు లర్పించిన అనంతరం మాట్లాడారు. ఆర్థిక, సరళీకృత విధానాలతో భారత్‌ను బలమైన దేశంగా రాజీవ్‌గాంధీ నిలబెట్టారన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారని చెప్పారు.



-2 లో

“పహల్గాం ఘటన నేపథ్యంలో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ స్ఫూర్తిని దేశంలో ప్రతిఒక్కరూ గుర్తు తెచ్చుకున్నారు. దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పారు. మా దేశాన్ని మేం రక్షించుకోగలుగుతాం..

# దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ

- మొదటి పేజి తరువాయి

ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఆమె ఆనాడే స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబితే కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిది. రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా భాజపా నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రానికి అండగా నిలబడాల్సిన సమయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బయటకు రాలేదు. మేం బయటకు వచ్చి మద్దతు తెలిపాం. ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి.. ఈరోజు రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారు. తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే కిషన్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారు. సెక్రటేరియట్ దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు ఆ వ్యాఖ్యలు చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిది, కాంగ్రెస్ పార్టీది. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతాం.. అది మా బాధ్యత. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు కట్టుబడి పనిచేస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# వక్ఫ్ ఒక ట్రస్ట్.. ముస్లిం మతంలో భాగం కాదు : సుప్రీంలో కేంద్రం

- మొదటి పేజి తరువాయి

ముస్లిం మతంలో సంబంధం లేదని తన వాదనలను వినిపించింది. బ్రిటిష్ కాలం నుంచి ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వాలు పరిష్కరించలేని సమస్యలను వక్ఫ్ చట్ట సవరణలతో పరిష్కారం లభించిందని.. వక్ఫ్ బోర్డును ముస్లిం మతంలో ముడిపెట్టటం సరికాదని స్పష్టం చేసింది కేంద్రం. వక్ఫ్ బోర్డు అనేది ఇస్లామిక్ భావనగా ఉందని.. ఇది ఇస్లాం మతంలో భాగం కాదని.. వక్ఫ్ బోర్డు అనేది ముస్లిం మతంలోని ఓ ఛారిటీ సంస్థ తప్ప.. మరొకటి కాదని తన వాదన వినిపించింది కేంద్రం. ప్రతి మతంలోనూ ధానధర్మాలు ఉన్నాయని.. ఒక్కో మతానికి ఒక్కో విధానం ఉందన్న కేంద్రం.. ప్రభుత్వ భూములపై ఎవరికీ హక్కు లేదని.. ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వం కాపాడుకోగలదని సుప్రీంకోర్టులో స్పష్టం చేసింది కేంద్రం. కొంత మంది ముస్లిం ప్రతినిధులుగా చెప్పుకుంటూ.. వక్ఫ్ బోర్డును.. వక్ఫ్ ఆస్తులను ముస్లిం మతంతో ముడిపెట్టి స్వప్రయోజనాలకు వాడుకోవాలని చూస్తున్నారంటూ కేంద్రం తరపున సీనియర్ లాయర్ మెహతా తన వాదనలు వినిపించారు. మొత్తం 96 లక్షల పిటీషన్లను పరిశీలించి.. 36 జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశాలు నిర్వహించిన తర్వాతనే వక్ఫ్ చట్ట సవరణ చేశామని.. 1923 నుంచి కొనసాగుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించినట్లు కేంద్రం తన వాదనలో స్పష్టం చేసింది.

# ఉత్తమ్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

- మొదటి పేజి తరువాయి

హెలికాప్టర్ గాల్లోకి లేచిన కొద్దిసేపటికే ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తినట్లు పైలట్ గుర్తించారు. అప్రమత్తమైన పైలట్, వెంటనే హెలికాప్టర్‌ను సురక్షితంగా కిందకు దించేందుకు నిర్ణయించి, కోదాడ సమీపంలోని ఓ ప్రదేశంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులు, భద్రతా సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన కోదాడ పర్యటనను రద్దు చేసుకుని, రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు తిరిగి పయనమయ్యారు. జరిగిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. హెలికాప్టర్‌లో సాంకేతిక లోపాలు తలెత్తడానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించింది.

# హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం

- మొదటి పేజి తరువాయి


కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రానున్న మూడు రోజులు తెలంగాణలో వర్షాలు**

ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్‌తో పాటు సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. పలుచోట్లు పిడుగులు పడే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.

# మిషన్ భగీరథ పైపు లైన్ వెంటనే పునరుద్ధరించాలి

- బెల్లంపల్లిలోని పార్కులలో సదుపాయాలు కల్పించాలి
- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేసిన ఎంసిపిఐయు పార్టీ నాయకులు



**బెల్లంపల్లి పెన్ పవర్ మే 21:** బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎంసీపీఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లిలోని 28వ వార్డులో మిషన్ భగీరథ పైప్లైన్ సగంలోనే ఆపివేయడం వలన ప్రజలకు ఇబ్బందిగ మారిందని, పైప్ లైన్ కోసం ఇష్టం వచ్చినట్టుగా తవ్వి అట్లనే వదిలిపెట్టడం పెట్టడం వల్ల చిన్నపిల్లలు ముసలివారు బండరాళ్లు తట్టుకొని కిందపడి చాలామందికి గాయాలపాలైనారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి 28 వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ ను పునరుద్ధరించాలని, అదేవిధంగా బెల్లంపల్లి లో ఉన్న పార్కులలో సౌకర్యాలు లేక ఆట వస్తువులు విరిగిపోయి పిల్లలు సెల్లుల బాధనుండి విముక్తి పొందాలని పార్కు తీసుకువస్తే అక్కడ సౌకర్యాలు లేక చిన్నపిల్లలు, ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్లంపల్లిలోని 28వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ ను పునరుద్ధరించి, బెల్లంపల్లి పార్కులలో సౌకర్యాలు కల్పించాలని, లేనియెడల ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో తగు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ పాల్గొన్నారు.

# పాత్రికేయులను సన్మానించిన న్యాయవాది నల్లుల సంగీత

**బెల్లంపల్లి పెన్ పవర్ మే 21:** బెల్లంపల్లి పట్టణంలో మోడీ క్యాంటిన్‌ఆధ్వర్యంలో, బుధవారం న్యాయవాది నల్లుల సంగీతబుధవారం పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీత మాట్లాడుతూ.. మోడీ క్యాంటిన్ సుమారుగా నాలుగు ఐదు సంవత్సరాలనుండి నిర్వహిస్తున్నా మని, నిరుపేదలకు సేవచేయడమే లక్షంగా ఈ మోడీ క్యాంటిన్ నడుపుతున్నమ్మన్నారు. గతం నుండి ఈనాటి వరకు మోడీ క్యాంటిన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేశానన్నారు. ఈ మోడీ క్యాంటిన్ సేవ కార్యక్రమాలు ఈ ఒక్క బెల్లంపల్లి పట్టణానికే పరిమితం కాకుండా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి విస్తరించేలాగా చేస్తామన్నారు. అలాగే బుధవారం స్థానిక పాత్రికేయులకు న్యాయవాది సంగీత శాలువాలతో సన్మాన కార్యక్రమం



చేపట్టారు. పాత్రికేయులు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజానికానికి వారాదులుగా పనిచేస్తున్నారన్నారు. ఎక్కడో జరిగిన సంఘటనలను చేరదీసి వారు ప్రపంచానికి తెలియజేస్తున్నారన్నారు. అట్టి పాత్రికేయులను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# గెరిల్లా వ్యూహాలతో దాడులకు సూత్రధారి సంబాల కేశవరావు

**హైదరాబాద్ పెన్ పవర్:** మావోయిస్టు పార్టీకి నాయకత్వం వహిస్తోన్న కీలక నేతలు, చురుగ్గా పని చేసే అగ్ర నేతలు ఉన్నారన్న సమచారంతోనే కర్రె గుట్టలను పోలీసు బలగాలు అష్ట దిగ్బంధం చేశాయి. ఈ నాయకులను మట్టుబెడితే ఇక మావోయిస్టు పార్టీ దిక్కుతోచనిస్థితిలో పడిపోతుందన్నది పోలీసుల వ్యూహం. నయానో, భయానో ఇప్పటి వరకు కింది స్థాయి క్యాడర్‌ను కంట్రోల్ చేశారు పోలీసులు. అప్పుడప్పుడు కీలక నేతలను పట్టుకుని కాల్చి చంపిన ఘటనలు ఉన్నాయి. ఇలా క్యాడర్‌ను, లీడర్లను టార్గెట్ చేస్తూ మావోయిస్టు పార్టీని బలహీనపర్చారు. అయితే మావోయిస్టు అగ్రనేతల కనుసన్నల్లో అప్పుడప్పుడు ఆ పార్టీ పోలీసులపై గెరిల్లా దాడులు చేస్తూ ఉనికి చాటుకుంటునే ఉంది. ఆపరేషన్ గ్రీన్ హంట్, ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టు పార్టీ మొత్తాన్ని తుడిచిపెడతామని ఎన్డీఏ సర్కార్ ప్రకటించి ఆ దిశగా ముందుకు సాగుతూ వచ్చింది. ఇక ఇదే చివరి అంకం అంటూ కర్రె గుట్టలపై అగ్రనేతలంతా ఉన్నారని వారిని పట్టుకుంటే మావోయిస్టు పార్టీ అంతరించినట్లేనని లెక్కలు వేస్తోంది. దీనికి ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పేరుతో చర్యలు తీసుకుంది. కర్రెగుట్టలతోపాటు దేశ వ్యాప్తంగా మావోయిస్టు ఉనికి ఉన్న ప్రాంతాలను భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఈ ఆపరేషన్‌లో కీలక నేత అయిన సంబాల కేశవరావు ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పోలీసులు కాల్పుల్లో మరణించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షానే ట్వీట్ చేసి చెప్పారు. కేంద్ర హోంమంత్రి స్థాయి వ్యక్తి ఈ విషయాన్ని ప్రకటించారంటే నిజంగా సంచలనమే.

ఇంతకీ ఎవరీ సంబాల కేశవరావు?

ఆయన హిస్టరీ ఏంటీ, మావోయిస్టు పార్టీ కీలక ఘటనల్లో ఆయన పాత్ర ఏంటో చూద్దాం.

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో సంబాల కేశవరావు మృతి

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పోలీలులకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరికొందరు గాయాలపాలయ్యారు. మృతి చెందిన వారిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈయన్నే గగన్న అని కూడా పిలుస్తారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత. 2018లో నాటి మావోయిస్టు ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల గణపతి అనారోగ్య కారణాల వల్ల నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకోగా, పార్టీలో సీనియర్ అయిన సంబాల కేశవరావు ఆ బాధ్యతలు స్వీకరించారు. సెంట్రల్ మిలిటరీ కమిషన్ బాధ్యతలు నిర్వరిస్తున్నారు.

మెరుపు దాడులకు మారు పేరు సంబాల

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాల్లోనీ జీయన్నపేట గ్రామానికి చెందిన వ్యక్తి కేశవరావు. 1955లో ఆయన జన్మించారు. మావోయిస్టు పార్టీ అంతటిని నడుపుతున్న కీలక నేతగా సంబాల కేశవరావు ఉన్నారు. పోలీస్ మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న అగ్రనేత సంబాల కేశవరావు. ఇతను సైనిక వ్యూహకర్తగా పార్టీలో పేరు ఉంది. పీఎల్‌జీఏ అంటే పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ మిలిటరీ విభాగానికి నాయకత్వం వహించి భద్రతా బలగాలపై ఎన్నో దాడులకు పాల్పడ్డారు. గెరిల్లా వ్యూహాలను అమలు చేయడంలో అత్యంత నైపుణ్యం ఉన్న నాయకుడిగా పేరు. పేలుడు పదార్థాల నిపుణిడిగా పార్టీ ఆయన్ను గుర్తించింది. సంబాల కేశవరావు సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు నాయకత్వం వహిస్తున్నారు. ఆయుధ వ్యాపారులతో మంచి సంబంధాలు కలిగిన కీలక నేత. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర,, ఒడిశా వంటి రాష్ట్రాల్లో జరిగిన అనేక గెరిల్లా దాడుల్లో సంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు చెబుతారు. ఆపరేషన్ కగార్ టార్గెట్‌లో ఉన్న అగ్రనేత . సంబాల కేశవరావు నాయకత్వంలో జరిగిన మిలిటరీ ఆపరేషన్లు

**1. 2003 లో చంద్రబాబుపై దాడి**

తిరుపతి సమీపంలోని అలిపిరి ఘాట్ రోడ్డు, వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్ళే మార్గంలో 2003 అక్టోబర్ 1వ తేదీన నాటి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు కాన్వాయ్‌పై మావోయిస్టులు అత్యంత శక్తివంతమైన క్లైమోర్ మైన్‌లు రిమోట్ ద్వారా పేల్చి దాడికి పాల్పడ్డారు. బుల్లెట్ ప్రూఫ్ కారులో ప్రయాణిస్తున్న చంద్రబాబు భుజం, కాలుకు గాయాలయ్యాయి. కాన్వాయ్‌లోని పోలీసులు, దగ్గర్లో ఉన్న ప్రజలు గాయపడ్డారు. ఈ దాడికి ప్రధాన సూత్రధారి సంబాల కేశవరావని పోలీసులు నిర్ధారించారు. ఏకంగా సీఎంపైనే ఈ దాడికి పాల్పడటం దేశవ్యాప్తంగా చర్చాంశనీయంగా మారింది. ఎంతో భద్రత ఉండే వీఐపీ వాహన శ్రేణిపై జరిపిన ఈ దాడితో భద్రతా లోపాలు బయటపడ్డాయి. ఈ దాడి తర్వాత దేశంలో వీఐపీ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. చంద్రబాబుకు జెడ్ ప్లస్ క్యాటగిరీ భద్రత ఏర్పాటు చేశఆరు.

**2. దంతేవాడ దాడి ప్రధాన సూత్రధారి సంబాల కేశవరావు**

ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మావోయిస్టులు చేసిన దాడి దేశ చరిత్రలోనే ఘోరమైన దాడిగా పోలీసులు అభివర్ణిస్తారు. 2010 ఏప్రిల్ 6వ తేదీన సీఆర్పీఎఫ్‌కు చెందిన 75 మంది పోలీసులు, ఒక స్థానిక పోలీసుతో కలిసి కూంబింగ్ చేస్తుండగా మావోయిస్టులు అంబుష్ వేసి దాడి చేశారు. తుపాకులతో కాల్పులు, గ్రెనెడ్లు, ఐఈడీలను పేల్చి సీఆర్పీఎఫ్ దళాలపై మావోలు విరుచుకుపడ్డారు. దీంతో 76 మంది మృత్యువాత పడ్డారు. ఈ దాడిలో 300 మందికిపైగా మావోయిస్టులు పాల్గొన్నట్లు పోలీసులు అంచనా వేశారు. ఈ దాడుల సూత్రధారి సంబాల కేశవరావేనని పోలీసులు తెల్చిచెప్పారు.

**3. రాజకీయ నాయకులే లక్ష్యంగా జరిగిన అతి పెద్ద దాడి జీరంఘాట్ దాడి**

జీరం ఘాట్ దాడి మే 25, 2013న జరిగింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జీరం ఘాట్‌లో మావోయిస్టులు జరిపిన దాడుల్లో 27 మంది మరణించారు. ఇది చాలా కీలకమైన దాడిగా చెబుతారు. రాజకీయ నాయకులు టార్గెట్‌గా జరిపిన దాడుల్లో ఇదే అతి పెద్ద దాడిగా పోలీసులు అభివర్ణిస్తారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా, దర్భలోయలో జీరం ఘాట్ వద్ద జగదల్పూర్ – సుక్మా హైవేపై ఈ దాడి జరిగింది. 2013లో జరిగిన శాసన సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బస్తర్ ఏరియాలో పరివర్తన యాత్ర నిర్వహించింది. సుక్మా జిల్లా నక్సల్స్ అత్యంత ప్రభావితం చూపే ప్రాంతం. ఓ రకంగా చెప్పాలంటే మావోయిస్ట్ పార్టీ ప్రకటించిన రెడ్ కారిడార్ ప్రాంతంగా చెప్పవచ్చు. పరివర్తన యాత్రలో పాల్గొన్న చత్తీస్‌ఘడ్ కాంగ్రెస్ నాయకులే లక్ష్యంగా మావోయిస్టులు అంబుష్ వ్యూహాన్ని అమలు చేశారు. ఏకే 47, ఇన్సాస్ రైఫిల్స్, గ్రెనెడ్లు, ఐఈడీ, ఆటోమెటిక్ ఆయుధాలతో కాంగ్రెస్ నేతల వాహన శ్రేణిపై ఆకస్మిక దాడి జరిపారు. దాదాపు 200 మంది మావోయిస్టులు ఇందులో పాల్గొన్నారు. ఈ దాడిలో 27 మంది మరణించారు. ఛత్తీస్‌గఢ్ మాజీ మంత్రి సల్వాజుడుం సృష్టికర్త మహేంద్ర కర్మ ఈ దాడిలో మరణించారు. మావోలకు వ్యతిరేకంగా ప్రత్యేక దళం సల్వాజుడుంను రూపొందించి ఉద్యమం నడిపిన వ్యక్తి మహేంద్ర కర్మ. ఆయనతోపాటు ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందకుమార్ పటేల్, ఆతని కుమారుడు దినేశ్ పటేల్, మాజీ కేంద్రమంత్రి విద్యాచరణ్ శుక్లా, మాజీ ఎమ్మెల్యే ఉదయ మద్దియార్, దాదాపు 10 మంది సెక్యూరిటీ సిబ్బంది, ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. దీనికి మాస్టర్ మైండ్ సంబాల కేశవరావేనని పోలీసులు చెబుతున్నారు.

**4. 2019లో గడ్చిరోలి ప్రతీకార దాడికి సూత్రధారి**

మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఐఈడీ బాంబు దాడిలో 15 మంది సీ –60 కమాండోలు ప్రాణాలు కోల్పోయారు. వారితోపాటు ఒక సామాన్య పౌరుడు చనిపోయారు. ఈ దాడి 2019 లోకసభ ఎన్నికల సమయంలో జరిగింది. ఎన్నికల వేళ మావోయిస్టులు తన ఉనికిని చాటుకోవడం కోసం చేసినట్లు పోలీసులు భావించారు. అంతేకాకుండా 2018లో గడ్చిరోలి లో జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 40 మంది మావోయిస్టులు చనిపోయారు. దీనికి ప్రతీకారంతో ఈ దాడి చేసినట్లు మావోయిస్టులు చెప్పారు. 2019 మే 1వ తేదీన రాత్రి దాదాపూర్ గ్రామంలో రహదారి నిర్మాణ పనులకు సంబంధించిన 30కుపైగా వాహనాలను తగులబెట్టారు. ఈ సమాచారంతో క్విక్ రెస్పాన్స్ టీమ్‌లోని 15 మంది సీ–60 కమాండోలు స్థానిక డ్రైవర్‌తో కలిసి పురాడా పోలీస్ స్టేషన్ నుంచి వాహనంలో వెళ్తుండగా లెందరీ నుల్లా అనే ప్రాంతం వద్ద ఉన్న కల్వర్ట్ కింద ఐఈడీలు పేల్చారు. దీంతో డ్రైవర్ సహా 16 మంది మరణించారు. 30–40 కిలోల ఆర్డీఎక్స్ వాడినట్లు తెలిసింది. ఈ దాడిలో టిప్పగడ్, దేవ్రీ, పెర్మిలీ, అహేరీ, కేకడి, ఎటపల్లి దళాలు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దాడి వ్యూహకర్త సంబాల కేశవరావుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

**5. హిడ్మా ఉచ్చులోకి లాగి 2021లో బీజాపూర్ – సుక్మా దాడి**

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా– బీజాపూర్ సరిహద్దు ప్రాంతం జోనాగుడ గ్రామ సమీపంలో ఏప్రిల్ 3, 2021లో మావోయిస్టులు భద్రతాబలగాలపై దాడి చేశారు. ఇందులో 22 మంది పోలీసులు మరణించగా 31 మంది గాయపడ్డారు. భద్రతా దళాల చరిత్రలో ఈ దాడి ఘోరమైన దాడిగా పోలీసులు అభివర్ణిస్తారు. ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ అడవుల్లో సుక్మా– బీజాపూర్ సరిహద్దు, జోనాగుడ గ్రామ సమీపంలోని జగర్ గుండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దాడి జరిగింది. 2021 ఏప్రిల్ 2వ తేదీ రాత్రి సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్స్, 2000 మంది కూంబింగ్‌లో పాల్గొన్నారు. పోలీసుల మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు లీడర్ హిడ్మా సెర్చింగ్ ఆపరేషన్ ఇది. ఇంటలిజెన్స్ సమాచారంతో భద్రతా బలగాలు ఈ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి.

# రెయిన్ అలర్ట్.. హైదరాబాద్‌లో వర్షం పడేది ఈ ఏరియాల్లోనే..



**హైదరాబాద్ పెన్ పవర్:**భాగ్యనగరంలో వాతావరణం చల్లపడింది. హైదరాబాద్ సిటీని కారు మేఘాలు కమ్మేశాయి. కొన్ని ప్రాంతాల్లో వర్షం మొదలైంది. శంషాబాద్, ఆరంఘర్, చాంద్రాయణ గుట్ట, పహాడీ షరీఫ్, అత్తాపూర్, టోలీచౌకీ, రాజేంద్ర నగర్, మెహిదీపట్నం, షేక్ పేట్, లంగర్ హౌజ్, నార్సింగి, బండ్లగూడ జాగీర్, గచ్చిబౌలి, నానక్ రాంగూడ, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, బీహెచ్ఈఎల్, మదీనాగూడ, మియాపూర్, కొండాపూర్ ప్రాంతాలను సాయంత్రం 4 గంటల తర్వాత మేఘాలు కమ్మేస్తాయని, ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

గచ్చిబౌలిలో ఇప్పటికే వర్షం మొదలైంది. బండ్లగూడ జాగీర్ ప్రాంతంలో కూడా వర్షం కురుస్తుంది. కొండాపూర్?లో కూడా వర్షం పడుతోంది. దిల్ సుఖ్ నగర్, మలక్ పేట్, నాంపల్లి, చార్మినార్, కోఠి, అబిడ్స్, రామాంతపూర్, అంబర్ పేట్ ప్రాంతాల్లో భారీగా వర్షం పడుతోంది. రానున్న మూడు రోజులు పాటు హైదరాబాద్?కు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గురువారం కూడా వర్షాలు పడతాయని, ఆకాశం మేఘావృతమై ఉంటుందని ఐఎండీ తెలిపింది. తూర్పు మధ్య అరేబియన్ సముద్రంలో ఉత్తర కర్ణాటక తీరానికి సమీపంలో ఏర్పడిన ఉపరితల చక్రవాత ఆవర్తనం ప్రభావంతో రాగల 12 గంటలలో అదే ప్రాంతంలో ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది రాగల 36 గంటల్లో ఉత్తర దిక్కులో కదులుతూ క్రమేపి బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది.ఈ ప్రభావంతో తెలంగాణలో ఈరోజు, రేపు విస్తారంగా వర్షాలు పడతాయి. మరో ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షం పలు జిల్లాలో కురిసే అవకాశం ఉంది. ఈరోజు పశ్చిమ, తూర్పు జిలాలకు భారీ వర్షాలు కురుస్తాయి. వాతావరణ శాఖ 15 జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

# ఎంటెక్ నుంచి ఉద్యమంలోకి... నంబాల కేశవరావు ప్రస్థానం

**హైదరాబాద్ పెన్ పవర్:**మావోయిస్టు పార్టీకి చెందిన అత్యంత కీలకమైన అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన భీకరమైన ఎదురుకాల్పుల్లో మరణించారు. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్వయంగా ధ్రువీకరించారు. మావోయిస్టు ఉద్యమానికి ఇది పెద్ద ఎదురుదెబ్బగా భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లా మాధ్ అటవీ ప్రాంతంలో బుధవారం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ కాల్పుల్లో మొత్తం 27 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారికంగా ప్రకటించారు. మరణించిన వారిలో నంబాల కేశవరావు కూడా ఉన్నట్లు గుర్తించారు. ఇటీవల లొంగిపోయిన కొందరు మావోలు నంబాల కేశవరావును గుర్తించినట్టు సమాచారం. ఆయన తలపై రూ. 1.5 కోట్ల భారీ రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు.




### నంబాల కేశవరావు నేపథ్యం

నంబాల కేశవరావు స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలం జియన్నపేట గ్రామం. ఆయన 1995లో జన్మించినట్లు సమాచారం. ఆయన తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. కేశవరావుకు ఒక సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. ప్రాథమిక విద్యను తన సొంత ఊరిలోనే పూర్తి చేసిన కేశవరావు, ఉన్నత పాఠశాల విద్యను టెక్కలి మండలం తలగాంలోని తన తాతగారి గ్రామంలో అభ్యసించారు. అనంతరం టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో చేరారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ, డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న తరుణంలో వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ప్రస్తుత నిట్)లో ఆయనకు ప్రవేశం లభించింది.

బీటెక్ పూర్తిచేసిన తర్వాత కేశవరావు ఎం.టెక్ కూడా పూర్తిచేశారు. ఉన్నత విద్యావంతుడైన ఆయన, 1983లో పూర్తిస్థాయిలో అజ్ఞాతంలోకి వెళ్లిపోయి నక్సల్‌బరి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి ఆయన తిరిగి స్వగ్రామానికి రాలేదని గ్రామస్థులు చెబుతుంటారు. సుదీర్ఘకాలం మావోయిస్టు ఉద్యమంలో పనిచేసిన ఆయన, గణపతి తర్వాత పార్టీలో అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. ఇప్పుడు ఆయన మరణంతో పార్టీకి గట్టి దెబ్బ తగిలినట్లయింది.

మావోయిస్టు ఉద్యమంలోకి ప్రవేశం, కీలక పాత్ర ఇంజినీరింగ్ విద్యార్థిగా ఉన్న రోజుల్లోనే పీపుల్స్ వార్ గ్రూపు సిద్ధాంతాల పట్ల కేశవరావు ఆకర్షితులయ్యారు. 1980లో శ్రీకాకుళంలో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (%=ాఖ%) మరియు ఏబీవీపీ విద్యార్థి సంఘాల మధ్య జరిగిన ఘర్షణల నేపథ్యంలో కేశవరావును పోలీసులు అరెస్ట్ చేశారు. మావోయిస్టు పార్టీలో చేరిన తర్వాత ఆయన తన పేరును బసవరాజుగా మార్చుకున్నారు. 1987లో బస్తర్ అడవుల్లో ఎల్‌టీటీఈ మాజీ సైనికుల వద్ద గెరిల్లా యుద్ధ తంత్రాలు, ఆయుధ వినియోగంలో ప్రత్యేక శిక్షణ పొందారు. ముఖ్యంగా ఐఈడీ పేలుడు పదార్థాల వినియోగంలో ఆయనది అందెవేసిన చేయి అని చెబుతారు. పీపుల్స్ వార్ వ్యవస్థాపకుల్లో ఒకరిగా ఉన్న కేశవరావు, కాలక్రమేణా మావోయిస్టు పార్టీలో కీలక స్థాయికి ఎదిగారు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు అధిపతిగా కూడా ఆయన పనిచేశారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 2018లో అప్పటి మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి గణపతి (ముప్పాళ్ల లక్ష్మణరావు) రాజీనామా చేయడంతో, ఆ బాధ్యతలను బసవరాజు స్వీకరించారు.

### ప్రధాన దాడుల్లో సూత్రధారిగా ఆరోపణలు

దేశవ్యాప్తంగా జరిగిన అనేక విధ్వంసక ఘటనలకు బసవరాజు సూత్రధారి అని భద్రతా దళాలు ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా, 2010లో ఛత్తీస్‌గఢ్ దంతెవాడలో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతికి కారణమైన భ?కర దాడి, అలాగే 2019లో మహారాష్ట్రలోని గడ్చిరోలిలో 15 మంది పోలీసుల మృతికి కారణమైన పేలుళ్ల ఘటన వెనుక బసవరాజు కీలక పాత్ర పోషించారని అధికారులు పేర్కొంటున్నారు. ఆయన మృతితో మావోయిస్టు ఉద్యమానికి తీవ్ర నష్టం వాటిల్లిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ వీడియో వైరల్.. దెబ్బకు చేతికి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ !

**హైదరాబాద్ పెన్ పవర్:**కర్ణాటక రాజధాని నగరం బెంగళూరులో ఎస్‌బీఐ బ్యాంకు ఉద్యోగిని వ్యవహార శైలి వివాదానికి దారి తీసింది. బ్యాంకుకు వచ్చిన ఒక కస్టమర్?తో ఆమె ప్రవర్తించిన తీరు దుమారం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ అయి కర్ణాటక సీఎం స్పందిస్తూ ట్వీట్ పెట్టేంత వరకూ పరిస్థితి వెళ్లింది. ఎస్?బీఐ ఆమెను ప్రస్తుతం పనిచేస్తున్న బ్రాంచ్ నుంచి బదిలీ చేసింది.




అసలేం జరిగిందంటే.. బెంగళూరులోని అనేకల్ తాలూకాలో ఉన్న సూర్య నగర ఎస్?బీఐ బ్యాంకు బ్రాంచ్?లో ఒక మహిళ బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేస్తోంది. అయితే.. బ్యాంకుకు వచ్చిన ఒక కస్టమర్ ఆమెను కన్నడలో మాట్లాడాలని కోరాడు. అందుకు ఆమె ససేమిరా అనడంతో కస్టమర్?కు, ఆమెకు మధ్య గొడవ జరిగింది. "ఇది కర్ణాటక మేడం" అని కస్టమర్ అన్నాడు.

అందుకు ఆమె బదులిస్తూ.. "ఇది ఇండియా.. నీ కోసం నేను కన్నడలో మాట్లాడను. హిందీలోనే మాట్లాడతాను" అని గట్టిగా అరుస్తూ చెప్పింది. ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. ఒకానొక సమయానికి.. "నేను కన్నడలో మాట్లాడనంటే మాట్లాడను" అని ఆ మహిళ తెగేసి చెప్పి అక్కడ నుంచి వెళ్లిపోయింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో కన్నడిగులు భగ్గుమన్నారు.

కన్నడ నెటిజన్లు 'ఎక్స్'లో ఈ వీడియోను పోస్ట్ చేసి భారత ఆర్థిక శాఖ మంత్రికి, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు ట్యాగ్ చేసి కస్టమర్లతో బ్యాంకు ఉద్యోగులు ఎంత దురుసుగా ప్రవరిస్తున్నారో చూడండని ఎత్తిచూపారు. ఈ వీడియో వైల్డ్ ఫైర్‌లా వ్యాపించి ఎస్‌బీఐ దృష్టికి ఈ వ్యవహారం వెళ్లింది. ఆ బ్యాంకు ఉద్యోగినిని బదిలీ చేస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. ఇంత జరిగాక సదరు ఎస్‌బీఐ బ్రాంచ్

కన్నడిగ అయిన తన సహోద్యోగి సాయంతో తాను ఎవరి మనోభావాలనైనా దెబ్బ తీసి ఉంటే క్షమించాలని కన్నడలో చెప్పింది. కన్నడ మాట్లాడనంటే మాట్లాడనన్న ఆమెనే చివరికి కన్నడలోనే క్షమాపణ కోరాల్సి వచ్చింది. ఇకపై కస్టమర్లతో కన్నడలోనే మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తానని కూడా ఈ ఎస్?బీఐ ఉద్యోగిని చెప్పడం గమనార్హం. ఈమె దురుసు ప్రవర్తనపై, కన్నడ మాట్లాడనంటే మాట్లాడననడంపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ట్వీట్ చేశారు. ఆమె తీరును సీఎం ఖండించారు. ఈ ఘటనపై ఎస్?బీఐ కూడా క్షమాపణ కోరింది.

## నెలకు రూ.40 లక్షల భరణం ఇప్పించండి.. కోర్టులో 'జయం' రవి భార్య పిటిషన్



**హైదరాబాద్ పెన్ పవర్:**సినీ నటుడు రవి మోహన్ ('జయం' రవి), ఆర్తి రవి మధ్య విడాకుల వివాదం ఆసక్తికర మలుపు తిరిగింది. 'జయం' రవి, ఆర్తి విడాకుల కేసులో చెన్నై ఫ్యామిలీ వెల్ఫేర్ కోర్టుకు బుధవారం హాజరయ్యారు. 'జయం' రవి నుంచి ఆర్తి రవి భారీగా భరణం డిమాండ్ చేసింది. ప్రతీ నెలా మెయింటెనెన్స్ కింద రవి తనకు 40 లక్షలు భరణం చెల్లించాలని ఫ్యామిలీ కోర్టులో ఆమె పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసు విచారణను చెన్నై 3వ అదనపు ఫ్యామిలీ వెల్ఫేర్ కోర్టు జూన్ 12వ తేదీకి వాయిదా వేసింది. రవి మోహన్, ఆర్తికి 2009లో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు కూడా ఉన్నారు. 'జయం' రవి విడాకులు కోరిన సమయంలో.. సింగర్ కెనీషా ఫ్రాన్సి?తో జయం రవి డేటింగ్ చేస్తున్నాడనే పుకార్లు గట్టిగా వినిపించాయి. ఆర్తి రవి కూడా మూడో మనిషి కారణంగానే తమ కాపురంలో చిచ్చు రేగిందని సోషల్ మీడియాలో ప్రకటన చేయడం గమనార్హం.'నీ జీవితంలో వెలుగు మా జీవితాల్లో అంధకారం నింపింది' అని సింగర్ కెనీషా ఫ్రాన్సి?ను ఉద్దేశించి ఆర్తి రవి పోస్ట్ పెట్టడం తమిళ సినీ వర్గాల్లో చర్చకు కారణమైంది. ఈ విడాకుల గొడవ మొదలైనప్పటి నుంచి ఆర్తి రవికి, జయం రవికి మధ్య సోషల్ మీడియాలో పెద్ద గొడవే నడుస్తోంది. పెళ్లి సింపుల్?గా చేసుకున్న ఈ జంట విడాకుల విషయంలో మాత్రం నానా రచ్చ చేసుకుంటున్నారు. ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ వార్తల్లో నిలుస్తున్నారు.

మెయింటెనెన్స్ కింద నెలకు 40 లక్షలు ఇవ్వాలని ఆర్తి డిమాండ్ చేసినప్పటికీ ఇచ్చేందుకు 'జయం' రవి సిద్ధంగా ఉండకపోవచ్చు. నెలకు 40 లక్షలు అంటే సంవత్సరానికి 4 కోట్ల 80 లక్షలు జయం రవి ఆర్తికి చెల్లించాల్సి ఉంటుంది. 15 సంవత్సరాలు కలిసి కాపురం చేసిన జయం రవి, ఆర్తి విడిపోవడం.. విడాకుల ఎపిసోడ్?లో ట్విస్టుల మీద ట్విస్టులు వెలుగులోకి వస్తుండటంతో కోలీవుడ్?లో ఈ కపుల్ డైవర్స్ హాట్ టాపిక్ అయింది.

# అలిపిరి పేలుడు సూత్రదారి నంబాల హతం..?

**హైదరాబాద్ పెన్ పవర్:**టీడీపీ అధినేత ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పై 20 ఏళ్ల క్రితం తిరుపతి సమీపంలోని అలిపిరిలో హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. మనం ఇప్పుడు మావోయిస్టులుగా పిలుచుకుంటున్న నాటి నక్సలైట్లు ఈ దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో బుల్లెట్ ప్రూఫ్ కారులో ప్రయాణిస్తున్న చంద్రబాబు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. అప్పటికే 9 ఏళ్ల పాటు ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన బాబు. ఆ తర్వాత అప్రహతిహతంగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఏపీకి మరోమారు సీఎంగా పనిచేస్తున్నారు.

నాడు కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళుతున్న చంద్రబాబుపై నక్సలైట్లు క్లెమోర్ మైన్లు పెట్టి పేల్చారు. ఈ దాడికి నాటి నక్సల్స్ ఉద్యమంలో గెరిల్లా పోరాటానికి నాందీ పలికిన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు అలియాస్ గంగన్న తాజాగా బుధవారం ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో హతమైపోయాడు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల, వరంగల్ లోని ఇప్పటి ఎన్ఐటీ నాటి ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చదివి ఆ తర్వాత నేరుగా నక్సల్స్ ఉద్యమంలోకి ఎంట్రీ ఇచ్చేశాడు. ఎంట్రీ ఇవ్వడంతోనే గెరిల్లా పోరాటాలకు తెర లేపిన నంబాల కీలక రాజకీయ నేతలను టార్గెట్ చేస్తూ సాగాడు. దండ కారణ్యంలో కీలక భూమిక పోషించిన నంబాల, మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

## రాహుల్ గాంధీని నిందించి చేతకాని తనం బయట పెట్టుకున్నారు

**హైదరాబాద్ పెన్ పవర్:**భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్థంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆ మహనీయుడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భం గా సీఎం రేవంత్ మాట్లాడుతూ.

రాజీవ్ గాంధీని స్మరించు కోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయ డమేనని అన్నారు. ఆర్థిక సరళీకృత విధానాలకు మూలం రాజీవ్ గాంధీ పహల్గం ఘటన తర్వాత గాంధీ నీ 1971 లో పాకిస్తాన్ ను చెరపట్టిన ఇందిరాగాంధీని గుర్తు చేసుకున్నామని అన్నారు. పాకిస్తాన్ కి శాశ్వత గుణ పాటం చెప్పారు ఇందిరా గాంధీ. అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగిన ప్పుడు అమెరికా మధ్య వర్తిత్వం కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని అజమాయిషీ అవసరం లేదని చెప్పారు.

పహల్గం సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దుర దృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ.. ట్రంప్ కి తలొగ్గాడు.

రాహుల్ గాంధీని నిందించి చేతగాని తనం బయట పెట్టుకున్నారు. కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు. పహల్గం ఘటనకు అండగా మొదట బయటకు వచ్చింది మేము అప్పుడు కిషన్ రెడ్డి ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడు. మీ గొప్పలు చెప్పుకోండి మీ చేతగాని తనం కప్పిపుచ్చుకోవడం కోసం రాహుల్ గాంధీ పై నిందలు వేయడం మానుకోవాలని అన్నారు.

గాంధీ కుటుంబం దేశం కోసం రక్తం ఇచ్చారు. రాజీవ్ గాంధీ విగ్రహంపై సంకుచిత స్వభావంతో మాట్లాడారు. వాళ్ళ గురించి ఏం మాట్లాడం దేశం ఇప్పుడు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలను గుర్తు చేసుకున్నారు దేశ సమగ్రత విషయంలో కట్టుబడి ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## డీ.ఈ.ఈ.టి ద్వారా యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ద్వారా వచ్చే అవకాశాలను యువత పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డీఈఈటి పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందించే పరిశ్రమలు, వివిధ వాణిజ్య సంస్థలకు నిరుద్యోగులకు వారధిగా పనిచేసేందుకు ప్రభుత్వం డీఈఈటిను ఏర్పాటు చేసిందన్నారు. మన జిల్లాలో డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫారం పై 1810 మంది యువత ఉపాధి అవకాశాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నా రని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకా శాలు పొందేందుకు ఇది చాలా ఉపయోగపడుతుంద ని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఇందులో తప్పనిసరి గా రిజిస్ట్రేషన్ చేసుకుని అవకాశాలను వినియోగించు కోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో డీ.ఈ.ఈ.టీ పట్ల విస్తృత ప్రచారం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫారం ద్వారా యువతకు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తాయని, వారి నైపుణ్యాల ఆధారంగా అర్హత గల ఉద్యోగాన్ని , నైపుణ్యాలను పెంచుకునేందుకు శిక్షణ సంస్థల సమాచారాన్ని , విద్యార్థులకు ఇంటర్న్ షిప్ అప్రెంటిషిప్ లకు సంబంధించి న సమాచారం అందుతుంద న్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్,డి. ఆర్. డి. ఓ. కాళిందిని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు శుభవార్త.. అలా రిటైర్ అయ్యేవారికి కూడా హైక్ వర్తింపు..!

**హైదరాబాద్ పెన్ పవర్:**చాలా కాలం నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు వేతన పెంపుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా మరోపక్క పెన్షనర్లలో మరో రకమైన ఆందోళనలు కొనసాగుతున్నాయి. వేతన పెంపులకు ముందు రిటైర్ అయితే ఇన్నాళ్లు పనిచేసిన కాలానికి తమకు వర్తించే లేదా వచ్చే వేతన పెంపును మిస్ అవుతామని, అది వారికి వచ్చే పెన్షన్ మొత్తంపై ప్రభావం చూపుతుందనే ఆందోళనలో ఉన్నారు. అయితే ఇప్పుడు దీనిపై ఒక శుభవార్త వచ్చింది. తాజాగా డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ కీలక ప్రకటన చేసింది. దీని ప్రకారం వార్షిక వేతన పెంపు తేదీ జూన్ 30 లేదా డిసెంబర్ 31కి ఒక్కరోజు ముందు ఉద్యోగం నుంచి పదవీ విరమణ పొందుతున్న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు సైతం ప్రస్తుతం నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వబడుతుందని స్పష్టం చేసింది. వాస్తవానికి కేంద్ర సివిల్ సర్వీసెస్ రూల్స్ 2006 ప్రకారం జూలై 1న వార్షిక వేతన పెంపు ఉంటుంది. అయితే తర్వాత 2016లో వేతన పెంపులకు రెండు తేదీలను అనుమతిస్తూ జనవరి 1, జూలై 1ని ప్రతిపాదించటం జరిగింది. అందువల్ల జూన్ 30న లేదా డిసెంబర్




31న రిటైర్మెంట్ పొందే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం వేతన పెంపుల ప్రయోజనం నుంచి మినహాయింపబడరని వెల్లడైంది. మద్రాస్ హైకోర్టు 2017లో ఒక కేసులో ఇచ్చిన తీర్పు తర్వాత ఈ అంశం ప్రాచుర్యం పొందింది. తొలినాళ్లలో డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ కేవలం కోర్టు ఉత్తర్వుల పొందిన కేసుల్లో మాత్రమే నోషనల్ పెంపును అందించేది. ఆ తర్వాత ఇలాంటి కేసులు అనేక కోర్టుల్లో ఫైల్ కావటంతో ఇలాంటి కేసులన్నింటికీ కొన్ని షరతుల మేరకు వారు పనిచేసిన పూర్తి సంవత్సరం మంచి పనితీరు కలిగి ఉన్న రిటైర్డ్ ఉద్యోగులందరికీ వర్తింపజేశారు.

అయితే ప్రస్తుతం మే 20, 2025న అధికారికంగా విడుదల చేసిన మెమ్మోరాండం ప్రకారం అర్హులైన అందరు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నోషనల్ హైక్ వర్తింపజేశారు. న్యాయ నిపుణుల నుంచి పొందిన సలహా మేరకు వేతన పెంపుకు ఒక్క రోజు ముందు రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు సైతం నోషనల్ హైక్ అందించటం జరుగుతుందని స్పష్టం చేసింది. ఇది రిటైర్ అయ్యిన వ్యక్తులు పొందే పెన్షన్ మొత్తంపై ప్రభావం చూపటం వల్లనే అందరి దృష్టిని ఆకర్షించింది.

# జూన్‌లోనే 3 నెలల రేషన్ పంపిణీ చేయాలని కేంద్రం ఆదేశాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** సాధ్యాసాధ్యాలపై రాష్ట్ర సర్కార్ కసరత్తు 5.25 లక్షల టన్నుల సన్నబియ్యం అవసరమని అంచనా మిల్లింగ్ స్పీడప్ చేయాలని మిల్లర్లకు ఆదేశాలు హైదరాబాద్, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మూడు నెలల రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలన్న కేంద్రం ఆదేశాలతో సివిల్సప్లై ఆఫీసర్లు రంగంలోకి దిగారు.

వర్షాకాలంలో వరదలు, ఆహార ధాన్యాల నిల్వ, రవాణాలో ఇబ్బందుల నేపథ్యంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని అన్ని రాష్ట్రాల సివిల్ సప్లై ఆఫీసర్లకు కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ మంత్రిత్వశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్‌సింగ్ లెటర్ రాశారు.

మే 31లోగా లబ్ధిదారులకు రేషన్‌అందించాలని, ఇందుకోసం ముందస్తు బియ్యం లిఫ్టింగ్, పంపిణీ ప్రక్రియలో ఎఫ్‌సీఐ గోడౌన్లలో తగినంత నిల్వలు ఉండేలా చూసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

5.25 లక్షల టన్నుల సన్నబియ్యం కావాలె: రాష్ట్రంలో మే నెల కోటా రేషన్ బియ్యం



పంపిణీ ప్రక్రియ పూర్తవుతున్న నేపథ్యంలో జూన్‌లో మూడు నెలల కోటాను విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసినట్లు సమాచారం. ఈ మేరకు మూడు నెలలకు కావాల్సిన సన్నబియ్యాన్ని సమకూర్చుకునేందుకు సివిల్ సప్లై ఆఫీసర్లు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా స్టేజ్ -1, స్టేజ్2 గోదాముల్లో మే నెల పంపిణీకి పోగా ఇంకా ఎన్ని టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయనే వివరాలు సేకరిస్తున్నారు.

వీటి ఆధారంగా జూన్, జులై, ఆగస్ట్ నెలలకు సంబంధించిన రేషన్ కోటాను జూన్‌లోనే పంపిణీ చేసేలా ప్రణాళిక తయారు చేస్తున్నారు. ప్రతినెలా 1.75 లక్షల టన్నుల బియ్య ం అవసరమైన నేపథ్యంలో మూడు నెలలకు సంబంధించి సుమారు 5.25 లక్షల టన్నుల బియ్యం అవసరమవుతాయని భావిస్తున్నారు. రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కారణంగా గోడౌన్ల నుంచి సన్నబియ్యం నిల్వలను సమీకరించను న్నారు. ఈ క్రమంలోనే సన్న వడ్ల మిల్లింగ్ స్పీడప్ చేయాలని మిల్లర్లకు సివిల్ సప్లై ఆఫీసర్లు ఆదేశాలు జారీ చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్, నంబాల కేశవరావు సహా 28 మంది మావోయిస్టులు మృతి!



హైదరాబాద్ పెన్ పవర్:
ఛత్తీస్‌గఢ్ మరోసారి కాల్పులమోతతో దద్దరిల్లింది. నారాయణపూర్, బీజాపూర్, దంతెవాడలలో నక్సలైట్లకు.. డీఆర్జీ జవాన్ల మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఆపరేషన్ కగార్‌లో భాగంగా %ణ=+% జవాన్లు ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. తాజాగా బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్‌జీ బలగాలు కలిసి కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలో నారాయణపూర్ జిల్లా మాఢ్‌లో భద్రతా బలగాలపై మావోయిస్టులు జరిపారు. వెంటనే స్పందించిన డీఆర్జీ జవాన్లు ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మృతులలో మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు(66) ఉన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై రెండు దశబ్దాల కిందట అలిపిరిలో జరిగిన బాంబుదాడిలో ప్రధాన సూత్రధారిగా నంబాల ఉన్నారు. ఆయన మీద రూ. 1.5 కోట్ల భారీ రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టినా పలుమార్లు చాకచక్యంగా తప్పించుకున్న నంబాల తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. ఐఈడీల వినియోగంలోనూ ఆయన ఎక్స్‌పర్ట్. కాగా, ఇటీవల జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో అలిపిరి దాడుల సూత్రధారి, మావోయిస్టు చలపతి చనిపోవడం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో కోబ్రా కమాండోలు, ఛత్తీస్‌గఢ్ పోలీసులు మావోయిస్టుల కంపెనీ-7 యూనిట్‌ను టార్గెట్ చేశాయి. ఈ ఆపరేషన్‌లో దాదాపు 28 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలంగాణ నిఘా వర్గాల సమాచారం. మృతుల్లో బసవరాజ్, మధు (దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అగ్ర మావోయిస్టు నేత), మావోయిస్టు ప్రచురణ జంగ్‌తో సంబంధం ఉన్న నవీన్ ఉన్నట్లు తెలుస్తోంది. అబుజ్ మడ్ నక్సల్ ఫ్రంట్‌లో ప్రధాన ఆపరేషన్ కొనసాగుతోంది. DRG సైనికులు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టగా వారి నుంచి తప్పించుకునేందుకు ఒక్కసారిగా మావోయిస్టులు వారిపై జరిపారు. వెంటనే స్పందించిన జవాన్లు సైతం పెద్ద ఎత్తున కాల్పులు జరిపి వారి ప్రయత్నాన్ని తిప్పికొట్టారు. గత కొన్ని రోజులుగా కర్రెగుట్ట ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించి, ప్రతి ప్రాంతాన్ని జల్లెడ పట్టాయి బలగాలు. దాదాపు వారం రోజులు శ్రమించిన అనంతరం బలగాలు కర్రెగుట్ట ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నాయి. అక్కడ జాతీయ పతకాన్ని ఎగురవేసి, ఆ ప్రాంతానికి స్వేచ్ఛ లభించిందని ప్రకటించారు. మార్చి 2026 నాటికి దేశంలో నక్సలైట్లు, మావోయిస్టులు లేకుండా చేయాలన్నది తమ లక్ష్యమని కేంద్రం చెబుతోంది. మావోయిస్టుల ఏరివేత విషయంలో బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా పలుమార్లు పేర్కొన్నారు. మావోయిస్టులు చర్చల కోసం లేఖలు రాసినా ప్రయోజనం లేకపోయింది.

**అమిత్ షా ట్వీట్**

ఛత్తీస్‌గఢ్ నారాయణ్‌పూర్ మావోయిస్టు ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఒక మైలురాయి విజయం. ఈరోజు, ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో, మన భద్రతా దళాలు 27 మంది భయంకరమైన మావోయిస్టులను మట్టుబెట్టాయి, వారిలో సీపీఐ-మావోయిస్ట్ ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకుడు, నక్సల్ ఉద్యమానికి వెన్నెముక అయిన నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజంపై భారత్ చేసిన మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధాన కార్యదర్శి హోదా కలిగిన నాయకుడిని మన దళాలు మట్టుబెట్టడం ఇదే మొదటిసారి. ఈ ప్రధాన పురోగతికి మన ధైర్యవంతులైన భద్రతా దళాలు, ఏజెన్సీలను నేను అభినందిస్తున్నాను. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత, 54 మంది నక్సలైట్లను అరెస్టు అయ్యారు. 84 మంది నక్సలైట్లు లొంగిపోయారని పంచుకోవడానికి కూడా సంతోషంగా ఉందన్నారు. మార్చి 31, 2026 లోపు నక్సలిజాన్ని నిర్మూలించాలని మోదీ ప్రభుత్వం సంకల్పించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

కాగా ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 28 మావోయిస్టులు మృతి చెందారు. అయితే చనిపోయిన వారిలో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు(67) కూడా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# హైదారాబాద్ లో వాన

హైదరాబాద్ పెన్ పవర్:
ఉపరితల ఆవర్తనం, అల్పపీడనద్రోణి ప్రభావంతో తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. హైదరాబాద్‌లోని పలుచోట్ల బుధవారం మధ్యాహ్నం వర్షం మొదలైంది. సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, బేగంపేట, అల్వాల్, తిరుమలగిరిలో వర్షం కురుస్తోంది. భారీ వర్ష సూచనతో తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మే 22, 23, 24 తేదీల్లోనూ తెలంగాణకు వర్ష సూచన ఉంది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. మూడు రోజులపాటు పలు జిల్లాల్లో వర్షాలున్నాయి. దాంతో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-5 డిగ్రీలు తక్కువగా నమోదుకానున్నాయి. గంటకు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. తెలంగాణలో ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ సూచించింది.

దిగొస్తున్న పగటి ఉష్ణోగ్రతలు

ఆదిలాబాద్ జిల్లాలో మాత్రమే గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటింది. మిగతా చోట్ల ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతున్నాయి.

ఆదిలాబాద్ 41.3 డిగ్రీలు
భద్రాచలం 36 డిగ్రీలు
దుండిగల్ 33.6 డిగ్రీలు
హన్మకొండ 36.5 డిగ్రీలు
హైదరాబాద్ 35.7 డిగ్రీలు
ఖమ్మం 37.4 డిగ్రీలు
మహబూబ్ నగర్ 35 డిగ్రీలు
మెదక్ 34.2 డిగ్రీలు
నల్గొండ 37 డిగ్రీలు
నిజామాబాద్ 39 డిగ్రీలు
రామగుండం 38.6 డిగ్రీలు

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఏపీలోనూ గత కొన్ని రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలైన కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి, గుంటూరు , నెల్లూరు జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రజలను అప్రమత్తం చేసింది

## ఆచంటలో టీడీపీ మినీ మహానాడు

హైదరాబాద్ పెన్ పవర్:పశ్చిమగోదావరి జిల్లా ఆచంటలో కమ్మ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన మినీ మహానాడుకు కూటమి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పూహల్మా టెర్రరిస్ట్ లు దాడిలో మృతి చెందిన దేశ పౌరులుకు, పాకిస్తాన్ దాడుల్లో మృతి చెందిన వీర జవాన్లకు నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పితాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతి కార్యకర్తను గుర్తించి ఆదుకుని ప్రతి అర్హులైన వారికి ఇల్లు పట్టా తో సహా ఇల్లు కట్టించే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా మాటిచ్చారని ఈ సభలో గుర్తు చేశారు జగన్ చేసిన అనేక అరాచకాలకు రాష్ట్రం మూడుముక్కలై వెనుకబడిందని ప్రస్తుతం చంద్రబాబు లోకేష్ బాబు పవన్ కళ్యాణ్ కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ తో సహా అనేక కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రంగా తీర్చిదిద్దాలని వారి చేస్తున్న కృషి అమోహమని ఆంధ్రప్రదేశ్ కు అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రపంచ దేశాలలోనే చెప్పుకునే విధంగా కృషి చేయడానికి వారు చేస్తున్న కృషి ఆనందించదగ్గ విషయమని రాష్ట్రానికి రాజధాని లేక ఎన్నో ఇబ్బందులు గురికాబడి రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా చేయాలనుకున్న జగనన్న నాటకానికి తెర దింపారని ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక దిక్సూచిగా మోడల్ గా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని రానున్న రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రతి పేదవాడిని ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని మినీ మహానాడు సభలో పితాని ఎన్టీ రామారావు సాక్షిగా వాగ్దానం చేశారు ఈనెల కడపలో జరిగే మహానాడుకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు

## మంత్రి శ్రీధర్ బాబు నీ లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడము అర్ధరహితము

**మంథని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికారి కిషన్ జీ**

హైదరాబాద్ పెన్ పవర్: పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నీ లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడము అర్ధరహితమని మంథని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికారి కిషన్ జీ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం మంత్రి శ్రీధర్ బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబు విశేషంగా కృషి చేసిన విషయం ఎంపీ వంశీకృష్ణ కు తెలియదా అని ప్రశ్నించారు. పార్టీ అంతర్గత విషయాలను అధిష్టానం దృష్టికి తీసుకుపోవాలి కానీ బజార్లో పడడం పార్టీ ప్రతిష్టకు దెబ్బ కదా అన్నారు. రాజకీయాల్లో భవిష్యత్తు ఉన్న ఎంపీ ఇలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి ఎంపీ వంశీకృష్ణ కు లేదన్నారు. ఇప్పటికైనా పార్టీ లైన్ ప్రకారము నడుచుకోవాలని,పార్టీలో వర్గాలను సృష్టించి పెయిడ్ ఆర్టిస్టులతో ప్రెస్ మీట్ లు పెట్టించడం ధర్నాలు చేయించడం క్షమించరాని నేరంగా పరిగణించ వలిసి వస్తుందన్నారు. వ్యక్తి ప్రతిష్టను కాపాడుకోవడం కాదు పార్టీ ప్రతిష్టను కాపాడడం ముఖ్యం అనే విషయం ఎంపీ గడ్డం వంశీ కృష్ణ గుర్తెరిగి తన పద్ధతులు మార్చుకోవాలని అన్నారు. అందరిని అన్ని వర్గాలను కలుపుకొని అభివృద్ధి విషయంలో పోటీ పడాలని మంథని నియోజకవర్గంలో కార్యకర్తలను విభజించి పాలించే వాళ్లచే పత్రిక ప్రకటనలు ఇవ్వడం సరైన పద్ధతి కాదని గోటికార్ కిషన్ జీ హితవు పలికారు.

# ఒక్కరోజే 103 ప్రారంభం కానున్న 103 రైల్వే స్టేషన్లు

హైదరాబాద్ పెన్ పవర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం నాడు దేశవ్యాప్తంగా 103 రైల్వే స్టేషన్ల పునర్నిర్మాణం తర్వాత వాటిని తిరిగి ప్రారంభించనున్నారు. మే 22, 2025న ప్రధాని మోదీ వర్చువల్‌గా జరగనున్న కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా అత్యాధునికంగా తీర్చిదిద్దన రైల్వే స్టేషన్లను ప్రారంభిస్తారు. వీటిలో తెలంగాణ నుంచి కరీంనగర్, వరంగల్, బేగంపేట రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఈ రైల్వే స్టేషన్లన్నీ అమృత భారత్ స్టేషన్ యోజనలో భాగంగా రీడిజైన్ చేసి, అత్యాధునికంగా తీర్చిదిద్దారు. వీటిలో మధ్య రైల్వేకు చెందిన 12 ప్రధాన స్టేషన్లు ఉన్నాయి. వీటిని రూ. 138 కోట్లకు పైగా ఖర్చుతో ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఆ రైల్వే స్టేషన్లను రైల్వే శాఖ అభివృద్ధి చేసింది.రైల్వే మంత్రిత్వ శాఖ డిసెంబర్ 2022లో అమృత భారత్ స్టేషన్ యోజన ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్లను ఆధునిక రవాణా కేంద్రాలుగా మార్చాలనే లక్ష్యంతో పనులు చేపట్టింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 6, 2023, ఫిబ్రవరి 26, 2024 తేదీల్లో రెండు దశల్లో రైల్వే స్టేషన్ల పునరుద్ధరణకు చేశారు.

కరీంనగర్, వరంగల్, బేగంగపేట రైల్వేస్టేషన్లు సైతం దక్షిణ మధ్య రైల్వే పీఆర్వో శ్రీధర్ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో బేగంపేటతో పాటు కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్లను సైతం 103 రైల్వే స్టేషన్లతో పాటు వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. కరీంనగర్ రైల్వేస్టేషన్‌ను రూ. 25.85 కోట్లు, వరంగల్ రైల్వే స్టేషన్‌ను రూ.25.41 కోట్లు, బేగంపేట రైల్వేస్టేషన్‌ను రూ.26.55 కోట్లతో కేంద్రం అభివృద్ధి చేసింది. విమానాశ్రయాన్ని తలపించేలా రైల్వే స్టేషన్లను కేంద్రం డెవలప్ చేసిందన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు అనుగుణంగా మురుగునీటి శుద్ధి ప్లాంట్ సైతం ఏర్పాటు చేశామన్నారు.అంధులు సైతం ఎవరి సాయం లేకుండా వరంగల్ రైల్వే స్టేషన్లో టెక్టైల్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేసినట్లు సికింద్రాబాద్ డివిజనల్ అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఐ శ్రీరామమూర్తి తెలిపారు. కరీంనగర్ రైల్వేస్టేషన్లో రెండు లిఫ్టులు, రెండు ఎస్కలేటర్లు, 2 కొత్త ప్లాట్‌ఫాంలు సిద్ధం చేశామని సికింద్రాబాద్ రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ పి శివప్రసాద్ తెలిపారు.

కేవలం 15 నెలల్లో మధ్య రైల్వే స్టేషన్లు పునర్నిర్మాణంమధ్య రైల్వే 12 స్టేషన్లను కేవలం 15




నెలల్లో అభివృద్ధి చేశారు. వాటిలో ముంబైలోని చిన్నపోక్లి, పరేల్, వడాలా రోడ్, మాటుంగా రైల్వే స్టేషన్లు కూడా ఉన్నాయి. ఈ స్టేషన్లను ఆధునిక సాంకేతికత, వికలాంగులకు అనుకూలమైన సౌకర్యాలుతో అభివృద్ధి చేశారు.

మాటుంగా స్టేషన్ - ఖర్చు రూ. 17.28 కోట్లు

భారతదేశంలో మొట్టమొదటి మహిళా నిర్వహణ స్టేషన్ మాటుంగా ఇప్పుడు మరిన్ని హంగులు సంతరించుకుంది. ప్లాట్‌ఫామ్ విస్తరణ, వికలాంగులకు అనుకూలమైన ఏర్పాట్లు, ఎలివేటెడ్ బుకింగ్ ఆఫీసు నవీకరణ, స్టేషన్‌ను మరింత అందంగా చేశారు. రోజుకు సుమారు 37,927 మంది ప్రయాణీకులకు ఈ స్టేషన్ సేవలు అందిస్తోంది.

చిన్నపోక్లి స్టేషన్ - ఖర్చు రూ. 11.81 కోట్లు

ముంబై లోని చిన్నపోక్లి స్టేషన్‌లో ప్లాట్‌ఫామ్‌లు, బుకింగ్ ఆఫీసు, వెయిటింగ్ ఏరియా, త్రాగునీటి బూత్, వెర్టికల్ గార్డెన్, సర్క్యులేటింగ్ ఏరియాలో అనేక సౌకర్యాలు కల్పించారు. ఇక్కడ రోజుకు సగటున 36,696 మంది ప్రయాణస్తుంటారు.

పరేల్ స్టేషన్ - ఖర్చు రూ. 19.41 కోట్లు

ఇక్కడ కొత్త స్టేషన్ భవనం, మరుగుదొడ్లు, పార్కింగ్, నీటి పారుదల వ్యవస్థ, తోటలు మరియు బుకింగ్ ఆఫీసు నిర్మించారు. రోజుకు 47,738 మంది ప్రయాణీకులు ఈ స్టేషన్‌ను ఉపయోగిస్తున్నారు.

వడాలా రోడ్ స్టేషన్ - ఖర్చు రూ. 23.02 కోట్లు

స్టేషన్‌లోని అన్ని ప్లాట్‌ఫామ్‌లు, %ఖీుదీ%లు, బుకింగ్ ఆఫీసు, మరుగుదొడ్లు మరియు ప్రవేశ ద్వారాలను నవీకరించారు. ఇక్కడ రోజుకు సగటున 1.32 లక్షల మంది ప్రయాణీకులు వస్తుంటారు.

మహారాష్ట్రలో 132 స్టేషన్ల పునర్నిర్మాణం

కేవలం మహారాష్ట్రలోనే మొత్తం 132 స్టేషన్ల పునర్నిర్మాణం జరుగుతోంది. వీటిలో మే 22న 18 స్టేషన్లను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు, స్టేషన్లో సేవలు సులభతరం, సురక్షిత ప్రయాణాన్ని అందించడంతో పాటు స్టేషన్లను అభివృద్ధికి ప్రధాన కేంద్రాలుగా మార్చే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది.

సూళ్లూరుపేట స్టేషన్

ఇండియన్ రైల్వే స్టేషన్ లు అంటే అంత నీట్ గా ఉండవు అనేది గతం. అమృత్ భారత్ పథకం కింద ఇప్పుడు దేశంలోని చాలా స్టేషన్లను పూర్తిస్థాయిలో డెవలప్ చేస్తోంది రైల్వే శాఖ. వాటిలో చాలావరకు నిర్మాణ దశలో ఉండగా ఏపీలోని "సూళ్లూరుపేట "కంప్లీట్ గా న్యూ లుక్ లో రెడీ అయిపోయింది. రేపు అంటే మే 22 న ప్రధాని మోదీ చేతుల మీదుగా సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ప్రారంభం కాబోతుంది. అమృత్ పథకం లో భాగంగా తొలిసారి ప్రారంభం కాబోతున్న స్టేషన్గా " సూళ్లూరుపేట " ఏపీలో చరిత్ర సృష్టించడానికి రెడీ అయిపోయింది. సూళ్లూరుపేట ఏపీ, తమిళనాడు బోర్డర్లో ఉన్న పెద్ద టౌన్. ఇక్కడికి తమిళనాడు బోర్డర్ కేవలం 12 కిలోమీటర్లు మాత్రమే. ఈ స్టేషన్ దాటాక అక్కంపేట, తడ స్టేషన్లు దాటితే చాలు తమిళనాడులోకి ఎంటర్ అయిపోతాం. ఈ స్టేషన్ గుండా 42 ఎక్స్ ప్రెస్ రైళ్లు, 28 %జువీఖ% ట్రైన్స్ ప్రయాణం చేస్తుంటాయి. "సూళ్లూరుపేట" ను %చీంు+%-5 (నాన్ సబర్బన్ గ్రూపు) కేటగిరీ లో ఉంచింది ఇండియన్ రైల్వే. అంటే రోజుకి కనీసం 9,000 మందికి పైగా ప్రయాణికులు ఈ స్టేషన్ నుంచి జర్నీ చేయాల్సి ఉంటుంది. భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం %×ూ=%ు ఇక్కడికి జస్ట్ 18 కిలోమీటర్లు. అలాగే ప్రాచీన చెంగాలమ్మ ఆలయం ఈ ఊర్లోనే ఉంది. ప్రతి శాటిలైట్ ప్రయోగానికి ముందు ఇస్రో శాస్త్రవేత్తలు చెంగాలమ్మ ఆలయాన్ని సందర్శించడం ఒక ఆనవాయితీగా వస్తోంది.పక్షుల అభయారణ్యం, పులికాట్ సరస్సు ఇక్కడికి అతి సమీపంలో ఉన్నాయి. ఇలా "సూళ్లూరుపేట " ఏ విధంగా చూసినా ఏపీ లో ముఖ్యమైన టౌన్ గా ఉంటూ వస్తోంది. ఇవన్నీ గమనించి ఈ స్టేషన్ను డెవలప్ చేయడానికి 14.5 కోట్ల రూపాయలను కేటాయించింది కేంద్రం. ఆ నిధులతో కనీ వినీ ఎరుగని స్థాయిలో సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ను రెడీ చేశారు అధికారులు.సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ను ప్రస్తుతం ఎవరైనా తెలియని వాళ్ళు బయటినుంచి చూస్తే ఒక చిన్న సైజు ఎయిర్పోర్టు లాగా కనిపిస్తుంది. పూర్తిగా ట్రెడిషనల్ లుక్ ఉట్టిపడేలాగా స్టేషన్కు ఎలివేషన్ ఇచ్చారు. అలాగే హైటెక్ రిజర్వేషన్ కౌంటర్, లైట్లతో వెలిగిపోయేలా సీలింగ్ , అధునాతన సీటింగ్ సౌకర్యం, ప్లాట్ ఫామ్ ల మధ్య మారడానికి రెండేసి లిఫ్టు, క్రొత్త ప్లాట్ ఫామ్ లు ఏర్పాటు చేశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు ఉండేలా స్టేషన్ ను డిజైన్ చేసారు. ఎక్కడికి అక్కడ వాటర్ ఫెసిలిటీ తో పాటు భవిష్యత్తు అవసరాలకు పనికొచ్చేలా కంప్లీట్ గా న్యూ లుక్ లో రైల్వే స్టేషన్ రెడీ చేసినట్టు చెన్నైకు చెందిన గతి శక్తి అధికారి డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ వెంకటేశన్, చెన్నై డివిజన్ ఏలుమలై తెలిపారు.పూర్తిగా న్యూ లుక్ లోకి మారిపోయిన " సూళ్లూరుపేట " రైల్వే స్టేషన్ ను రేపు ప్రధాన మోదీ స్వయంగా ప్రారంభించనున్నారు.

# చీటింగ్ వివాదంలో మాజీ ఎంపీ చింతా అనురాధ

హైదరాబాద్ పెన్ పవర్:

అమలాపురం మాజీ ఎంపీ చింత అనురాధ చీటింగ్ వివాదంలో చిక్కుకున్నారు. ఆమె ఎంపీగా ఉన్న సమయంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని తమ దగ్గర లక్షల రూపాయలు వసూళ్లకు పాల్పడి మోసం చేశారని చింతా అనురాధ పీఏ, మరో ఇద్దరిపై కొందరు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణకు ఆదేశించిన కూటమి ప్రభుత్వం దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్పీ కృష్ణారావును ఆదేశించింది. బాధితుల ఫిర్యాదుపై విచారణ చేసిన పోలీసులు మాజీ ఎంపీ అనురాధ పీఏ కుంచే శ్రీకాంత్, ఆమె పర్సనల్ సెక్రటరీగా ప్రచారం చేసుకున్న కొమ్ముల చరణ్, రాజోలు ప్రాంతానికి చెందిన మారుబోయిన రాంబాబులపై రాజోలు పోలీసులు కేసు నమోదు చేశారు.స్మార్ట్ విలేజ్‌ల పేరుతో ఉద్యోగాల ఎర చూపి లక్షలాది రూపాయలు వసూళ్లకు పాల్పడ్డారన్న అభియోగాన్ని మోపుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు రాజోలు నియోజకవర్గానికి చెందిన పలువురు ఫిర్యాదు చేయడంతో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఒక్కసారిగా చర్చకు దారితీసింది. చింతా అనురాధ, ఆమె అనుచరులపై వైసీపీ ప్రభుత్వంలోనూ ఆరోపణలు వెల్లువెత్తాయి.. గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కూడా ఫిర్యాదు చేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి తమ వద్దనుంచి రూ.1.50 లక్షల నుంచి అయిదు లక్షల వరకు వసూళ్లు చేశారని, ఈ తంతు అంతాకూడా అప్పటి ఎంపీ అనురాధ వెంట ఉండే ఆమె పర్సనల్ సెక్రటరీగా చెప్పుకున్న కొమ్ముల చరణ్, పీఏ కుంచే శ్రీకాంత్, రాజోలు మండలానికి చెందిన మారుబోయిన రాంబాబు చీటింగ్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలోనే మాజీ ఎంపీ అనురాధ సమక్షంలోనే తమ వద్ద డబ్బులు తీసుకుని ఆపై మోసం చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఓఎన్జీసీతోపాటు, మిషన్ స్మార్ట్ విలేజ్, హెల్త్‌కేర్‌తోపాటు అగ్రికల్చర్, ఫైర్, ఎలక్ట్రికల్ ఉద్యోగాలు ఇప్పిస్తామని భారీ మొత్తంలో వసూళ్ల పరంపర సాగించినట్లు బాధితులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేవలం మాజీ ఎంపీ చింతా అనురాధ ప్రధాన అనుచర వర్గం నిరుద్యోగ యువకులు, అదికూడా తమవెంట ఉండే నిరుద్యోగులే లక్ష్యం చేసుకుని ఎవరి స్థాయిలో వారు భారీగానే వసూళ్ల పరంపర సాగించినట్లు బాధితులు వాపోతున్నారు. మాజీ ఎంపీ చింతా అనురాధ స్వగృహం, క్యాంపు కార్యాలయం అయినటువంటి మొగళ్లమూరులోనే తమ ఉద్యోగాలు కోసం ఆమె సమక్షంలోనే డబ్బు ఇచ్చామని, గత కొంత కాలంగా తమ ఉద్యోగాల గురించి ఆమె దృష్టికి తీసుకువెళ్తే తనకు సంబంధం లేదని అంటున్నారని వాపోయారు. ఇదిలా ఉంటే ఉద్యోగాలు వేయించామని కొందరికి నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్ కాపీలను సైతం ఇచ్చి మోసం చేశారని వాపోతున్నారు.ఉద్యోగాల పేరుతో మోసపోయిన తామంతా వైసీపీలో కార్యకర్తగా ఉంటూ అనురాధ గెలుపుకోసం కష్టపడ్డవారిమేనని, అయితే నమ్మినవారిని మోసం చేశారని బాధితులు వాపోతున్నారు. ఎక్కడైనా ఉద్యోగం ఉందని, మేడమ్ చేత రికమండ్ చేయించాలని వీరి వద్దకు వెళితే ఆ ఉద్యోగం గురించి వివరాలు తమవద్ద రాబట్టి ఎక్కువ మొత్తానికి వేరేవాళ్లకు అమ్మేసుకున్నారని మరికొందరు వాపోతున్నారు. అయితే డబ్బులు తీసుకున్నవారిలో చాలా మందికి ఇంతవరకు ఉద్యోగాలు రాకపోగా తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వని పరిస్థితి ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగాల పేరిట డబ్బు తీసుకుని మోసం చేశారని రాజోలు పోలీసులకు పొన్నమండకు చెందిన మోకా దిలీప్, ఇదే ప్రాంతానికి చెందిన అడబాల క్రాంతికుమార్ తదితరులు ఇచ్చిన ఫిర్యాదుపై రాజోలు పోలీసులు మాజీ ఎంపీ చింతా అనురాధ పీఏ కుంచే శ్రీకాంత్, అల్లవరం మండలం గోపాయిలంకకు చెందిన కొమ్ముల చరణ్, రాజోలుకు చెందిన మారిబోయిన రాంబాబులపై కేసు నమోదు చేసినట్లు రాజోలు ఎస్సై రాజేష్‌కుమార్ తెలిపారు.

## జగిత్యాలలో 5వ తరగతి విద్యార్థినిపై లైంగిక దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:**జగిత్యాల జిల్లాలో ఓ దారుణ ఘటన వెలుగుకులోకి వచ్చింది. గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని వార్షిక పరీక్షల అనంతరం.. సెలవుల ఇవ్వడంతో ఇంటికి వెళ్లగా.. నెలసరి వచ్చింది. ఇంత చిన్న వయస్సులోనే నెలసరి రావడంతో కంగారుపడిన తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసుకెళ్లగా దారుణ నిజం బయటపడింది. గురుకుల విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు అక్కడ పనిచేసే ఓ జూనియర్ లెక్చరర్.వివరాల్లోకి వెళ్తే.. మెట్ పల్లిలోని ఓ సోషల్ వెల్‌ఫేర్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై జూనియర్ లెక్చరర్ లైంగిక దాడి చేశాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వార్షిక పరీక్షల అనంతరం వేసవి సెలవుల కోసం ఇంటికి వెళ్లిన బాలికకు చిన్న వయసులోనే నెలసరి రావడంతో తల్లిదండ్రుల ఆందోళన చెందారు. బిడ్డ ఆరోగ్యం విషయంలో అలసత్వం వహించడకుండా పలు ఆసుపత్రులకు తీసుకెళ్లారు తల్లిదండ్రులు. కరీంనగర్‌కు చెందిన వైద్యురాలు బాలికపై ఎవరైనా అత్యాచారయత్నం చేశారేమోనని అనుమానం వ్యక్తం చేసింది. డాక్టర్ సూచన మేరకు ప్రశ్నించగా.. గత నెలలో ఒక జూనియర్ లెక్చరర్ తనను గదిలోకి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడని బాలిక చెప్పింది. తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం.. పోక్సో కేసు నమోదు చేసి జూనియర్ లెక్చరర్‌ను రిమాండ్‌కు తరలించారు. బాలికల భద్రత పట్ల కనీస జాగ్రత్తలు తీసుకోని.. గురుకుల సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## చనిపోయిన వ్యక్తిపై భూ కబ్జా కేసు, మహిళపై లైంగిక వేధింపులు.. సీఐపై సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్ పెన్ పవర్:**తన విధులలో నిర్లక్ష్యం వహించడంతో పాటు డిపార్ట్‌మెంటుకు చెడ్డ పేరు తీసుకువచ్చిన ఇన్‌స్పెక్టర్‌పై పోలీస్ శాఖ చర్యలు తీసుకుంది. చనిపోయిన వ్యక్తిపై భూ కబ్జా కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ జె. వెంకట రత్నంను సస్పెండ్ చేశారు. ఈ మేరకు వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు సైతం జారీ చేశారు. తొమ్మిదేళ్ల కిందట చనిపోయిన వ్యక్తిపై భూ కబ్జా కేసు నమోదు చేయడంతో ఎఫ్ఐఆర్ కాపీ వైరల్ అయింది. బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి నిర్లక్ష్యంగా వ్యవహరించడం, మరో కేసులో నిందితురాలిపై పోలీస్ స్టేషన్ ఆవరణలో లైంగిక వేధింపులకు పాల్పడ్డట్లుగా ప్రాథమిక విచారణలో తేలడంతో ఇన్‌స్పెక్టర్ పై చర్యలు తీసుకున్నారు.ఈ ఏడాది జనవరి 21న ఓ మహిళ భూమి కబ్జా విషయంపై వరంగల్ పరిధిలోని ఏజే మిల్స్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. తమ భూమిని ఆక్రమించారని, అడిగితే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేయగా.. ఇన్స్‌పెక్టర్ జె. వెంకట రత్నం ఫిర్యాదులో ఉన్న వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నెంబర్ 47/2025లో ప్రధాన నిందితుడిగా ఉన్న చంద్రశేఖర్ చనిపోయి 9 ఏళ్లు అవుతోంది. అయితే ఎప్పుడో చనిపోయిన వ్యక్తి ఇప్పుడు వచ్చి బెదిరించడం ఎలా సాధ్యమని మృతుడి బంధువులు వచ్చి ప్రశ్నిస్తే నా ఇష్టం అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.చనిపోయిన మనిషి ఇప్పుడు భూమి కబ్జా చేయడం ఏంటి, పైగా ఆ భూమిలో రాళ్లు పీకి పారేసి.. చంపేస్తానని బెదిరించడం సాధ్యమా అని చంద్రశేఖర్ బంధువులు ప్రశ్నించారు. గట్టిగా మాట్లాడితే మీ మీద కూడా కేసులు నమోదు చేసి లోపల వేస్తానని బెదిరించడంతో వారు తిరిగి వెళ్లిపోయారు. ఏప్రిల్ నెలలో ఈ సంచలన కేసు హాట్ టాపిక్ అయింది.ఉన్నతాధికారులు దీనిపై స్పందించి విచారణకు ఆదేశించారు. డబ్బు కోసం నిందితులతో కుమ్మక్కై, ఏ తప్పు చేయని వారిపై అన్యాయంగా కేసు నమోదు చేశారని వరంగల్ కమిషనర్ గుర్తించారు. అందులోనూ తొమ్మిదేళ్ల కిందట చనిపోయిన వ్యక్తి వచ్చి భూమి కబ్జా చేయడం ఏంటని తలపట్టుకున్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరుపై సానుకూలంగా స్పందించిన మంత్రులు

**హైదరాబాద్ పెన్ పవర్:**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని వినతి పత్రాలు అందించగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి నట్లు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ తదితరులు తెలిపారు. జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరితోటలో జరిగిన రెవెన్యూ సదస్సుకు హాజరైన మంత్రులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. జిల్లాలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా 250 గజాల ప్రభుత్వ స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల కోసం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకానికి బదులు రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలని, వివిధ కారణాల వల్ల మృతి చెందే జర్నలిస్టులకు రైతు బీమా వలే రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలనీ కోరారు. అక్రిడిటేషన్ కార్డు గల జర్నలిస్టులందరికి ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే విధంగా చొరవ చూపాలని, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 నుంచి 75% వరకు రాయితీ కల్పించాలని, జిల్లా కేంద్రంతో పాటు మంథని, సుల్తానాబాద్, ఆయా మండల కేంద్రాల్లో ప్రెస్ భవన్ ల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు.

**ఇళ్ల స్థలాలపై కలెక్టర్ కు ఫోన్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు..**

జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో గుర్తించాలని శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఫోన్ చేసి ఆదేశించారు. స్థలాలు గుర్తించగానే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని, ఈ విషయమై పెద్దపల్లి, రామగుండం శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ కలిసి మాట్లాడుకుని తమ సమస్యను పరిష్కరిస్తామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్రసంపత్ కుమార్ గౌడ్, రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమూర్తి యాదవ్, భూకల సారయ్య, సీనియర్ జర్నలిస్టులు గుడ్ల శ్రీనివాస్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ముత్యాల క్రిష్ణ మూర్తి, మల్లేష్ యాదవ్, కల్వల శంకర్, తిరుపతి గౌడ్, లక్ష్మీపతి, అశోక్, సతీష్ రెడ్డి, రంజిత్, నాగపురి తిరుపతి, జె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నడుపాలంటే రైతులనే ముంచల్నా -బిఆర్ఎస్ పాలన లో రైతే రాజు

**హైదరాబాద్ పెన్ పవర్:**

కాంగ్రెస్ పాలనలో రైతులు చావలేక బతుకుతున్నారని ఆ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వారి పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని అటు రైతు భరోసా అందక, ఇటు రుణమాఫీ కాక సాగు చేసేందుకు ఇక్కట్లు పడుతూనే ఉన్నారని కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఓ ప్రకటనలో తెలిపారు.ఇదిలా ఉంటే సాగుకు నీళ్లు అందకపోవడంతో ఎన్నో వ్యయప్రయాసల కోర్చి వేసిన పంటను కాపాడుకునేందుకు నిన్నటి వరకు భగీరథ ప్రయత్నం చేశారని తెలిపారు .అయితే, రాత్రనక, పగలనక చెమట చిందించి పండించిన పంటను అమ్ముకునేందుకు ఇప్పుడు ఆపసోపాలు పడుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, పంటల సాగు, నీటి నిర్వహణలో సరైన ప్రణాళిక లేకపోవడంతో ఈ ఏడాది యాసంగిలో గతం కంటే చాలా తక్కువగా పంటలు సాగయ్యాయని వరి విస్తీర్ణం చాలావరకు తగ్గిందని వ్యవసాయశాఖ అంచనా ప్రకారం 56 లక్షల ఎకరాల్లోనే వరి సాగైందనో తెలిపారు. అందులోనూ నాట్లేసిన తర్వాత నీళ్లు అందక చాలామటుకు పొలాలు ఎండిపోయాయని ఇప్పుడు ఆ వచ్చిన కొంత దిగుబడిని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేకపోతున్నదని ఈ రబీలో 137 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా వేసిందని అయితే అందులో సగం వరకు అంటే 70 లక్షల టన్నులే కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆదిలోనే రైతులను నిండా ముంచిందని పేర్కొన్నారు. కొనుగోలు చేసే ఆ కొంత ధాన్యాన్ని సేకరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8 వేలకు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలని ప్రణాళికలు రచించిన వ్యవసాయ శాఖ.. ఇప్పటివరకు వందల్లోనే కేంద్రాలను ప్రారంభించడం విడ్డూరం. ఇదే అదనుగా దళారులు అందినకాడికి రైతన్నలను దోచుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఉదాహరణకు నల్గొండ జిల్లాలోని రైతన్నలను రైస్ మిల్లుల యాజమాన్యాలు నిలువు దోపిడీ చేస్తున్నాయని తెలిపారు.వాస్తవానికి క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2,300 మద్దతు ధర కేంద్రం ప్రకటించిందని అయితే, ఈ ధర ఏ ఒక్క రైతుకు కూడా దక్కడం లేదని ఇటీవల కురిసిన నాలుగు చినుకులను సాకుగా చూపుతూ దళారులు, మిల్లర్లు రైతులకు మద్దతు ధర రాకుండా ఎగనామం పెడుతున్నారని. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతన్నలు దిక్కులేక దళారుల చేతుల్లో చిక్కి మోసపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ క్వింటాలు వరి ధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని వాగ్దానం చేసిందని తెలిపారు. వానకాలం పంట కొనుగోలు సమయంలో ఈ హామీని కాంగ్రెస్ సర్కార్ తూతూ మంత్రంగా అమలుచేసి చేతులు దులుపుకొన్నదని ఇప్పుడైతే ఏకంగా బోనస్ మాటనే ఎత్తడం లేదని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, వడ్లు కొనుగోలు చేస్తే బోనస్ చెల్లించాల్సి వస్తుందేమోనని ప్రభుత్వం జంకుతున్నదని ఆరోపించారు.రైతులు ఈ దుస్థితికి చేరడానికి ముఖ్య కారణం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే.సాగునీటి నిర్వహణపై రేవంత్ ప్రభుత్వానికి కనీస అవగాహన లేదు. కేవలం కేసీఆర్‌పై అక్కసు తో రైతులపై రేవంత్ కక్షగట్టారనో కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి, పంటలను పండబెట్టారని కాళేశ్వరం సహా రాష్ట్రంలోని అనేక ప్రాజెక్టులకు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌ను ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులతో ఓ దిక్కు ప్రభుత్వం పరాచికాలాడుతుంటే ఇంకోదిక్కు ప్రకృతి కూడా వారిపై పగబట్టిందని

అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా రైతులకు కన్నీళ్లే మిగిలాయి. అకాల వర్షానికి వడ్ల రాశులు తడిసిపోవడం చాలా బాధాకరమని తెలిపారు.

నా నియోజకవర్గమైన చొప్పదండి వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో అకాల వర్షం కారణంగా చాలా చోట్ల వడ్లు రాలిపోయాయనిదీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని కనీసం వరి గడ్డి కూడా పనికి రాకుండా పోయింది. రాష్ట్రంలోని రైతన్నలు రాజులవుతున్న దశలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అంతే అప్పటి నుంచి రైతుల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చిందని తెలిపారు.అట్లా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు దెబ్బ మీద దెబ్బ తాకుతూనే ఉన్నది. ఈ నేపథ్యంలో కర్షకులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్నది. కేంద్రం నిర్ణయించిన క్వింటాల్‌కు రూ.2,300 మద్దతు ధరతో పాటు రూ.500 చొప్పున బోనస్ చెల్లించి రైతులకు అండగా నిలవాలి. రాష్ట్రంలో పండిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వడ్లు అమ్మిన రైతులతో పాటు తప్పని పరిస్థితుల్లో మిల్లర్లకు విక్రయిస్తున్న వారికి కూడా బోనస్ చెల్లించాలని వస్తూ వస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంట తీసుకువచ్చిన కరువు కారణంగా రైతు కరువు కోరల్లో చిక్కుకొని విలవిలలాడుతున్నాడని తెలిపారు.. ఈ సమయంలో కూడా ప్రభుత్వం విత్తనాల ధరలు పెంచి, లిక్కర్ ధరలు పెంచి ప్రభుత్వాన్ని నడిపే దుస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.